తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
12 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 363
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## నాలుగైదు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

- నేను పోటీ చేయటంపై అధిష్ఠానం నిర్ణయిస్తుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

2వ పేజిలో..

## ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్!

- నేడు ఇండీ కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన
- గోవా నుంచి ప్రత్యేక విమానంలో రేవంత్
- హైదరాబాద్ నుంచి టీపీసీసీ చీఫ్ సహా 60 మందికి పైగా ప్రజా ప్రతినిధులు

హైదరాబాద్, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: 'సర్'కు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న భారీ నిరసన ప్రదర్శనలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సహా కాంగ్రెస్ తెలంగాణ ప్రజా ప్రతినిధులు,

మిగతా 2వ పేజిలో..

# బీజేపీ రావణుడైతే.. కాంగ్రెస్ రాముడు

- గోవాను డ్రగ్స్ స్టోర్‌గా మార్చిన బీజేపీ..
- ఆ పార్టీని మళ్లీ నమ్మొద్దు: సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: భారత రాజకీయాల్లో బీజేపీని రావణాసురునిగా, కాంగ్రెస్ పార్టీని శ్రీరామునిగా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రావణుడిని ఓడించేందుకు రామునికి మద్దతుగా నిలబడాలని గోవా ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీని నమ్మి గోవా ప్రజలు రెండు సార్లు మోసపోయారని, మరోసారి మోసపోవద్దని సూచన చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను ప్రాపర్టీ సావంత్ అంటూ ఎద్దేవా చేశారు. గోవా భూములు, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును కాపాడుకోవడమే లక్ష్యంగా ఆ రాష్ట్ర కాంగ్రెస్ విభాగం సెప్టెంబరు 22 నుంచి నిర్వహిస్తున్న గోయ్ రఖోన్స్ యాత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం

మిగతా 2వ పేజిలో..






## జిబూతీ తీరంలో పడవ బోల్తా..109 మంది మృతి



జెనీవా, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: తూర్పు ఆఫ్రికా దేశమైన జిబూతీ తీరంలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. సుమారు 305 మంది వలసదారులతో ప్రయాణిస్తున్న పడవ సముద్రంలో

మిగతా 2వ పేజిలో..

# 'ఓటు చోరీ'పై నేడు ఇండి కూటమి ఆందోళన

- సుప్రీంకు మార్చ్!
- 'చలో ఢిల్లీ - ప్రజాస్వామ్యం కోసం మార్చ్' పేరిట
- కనాట్‌ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ
- భారీగా తరలిరావాలని శ్రేణులకు కాంగ్రెస్ పిలుపు
- వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీ వెళుతున్న కూటమి నేతలు
- సీఎం రేవంత్, కర్ణాటక, కేరళం సీఎంలు కూడా..
- సీజేఐని కలిసి వినతిపత్రం ఇస్తామన్న ఖర్గే, రాహుల్
- కలిసేందుకు అనుమతివ్వని జస్టిస్ సూర్యకాంత్
- యువత స్వరం మరింతగా ప్రతిధ్వనిస్తుంది: రాహుల్
- దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది: ఖర్గే
- ఢిల్లీలో భారీగా మోహరించిన భద్రతా బలగాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా, 'సర్' ప్రక్రియ నిలిపివేత, బ్యాలెట్ పేపర్లతో ఎన్నికల నిర్వహణ డిమాండ్లతో ఇండి కూటమి సోమవారం భారీ ర్యాలీకి సిద్ధమైంది. 'చలో ఢిల్లీ - ప్రజాస్వామ్యం కోసం మార్చ్' పేరిట ఢిల్లీలోని కనాట్‌ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లి.. చీఫ్ జస్?సకు వినతిపత్రం అందజేస్తామని ఇండి కూటమి నేతలు ప్రకటించారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలతోపాటు భారీ సంఖ్యలో యువత ఈ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. దీనికి అనుగుణంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు, నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకోనున్నారు. అయితే తనను కలిసి, వినతిపత్రం ఇచ్చేందుకు ప్రతిపక్ష నేతలు చేసిన విజ్ఞప్తిని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఢిల్లీలో వేలాది

మిగతా 2వ పేజిలో..

## సిరిసిల్ల జేఎన్టీయూ సమస్యలపై దృష్టిపెట్టండి

- వెంటనే కొత్త క్యాంపస్‌ను నిర్మించండి
- 20021లోనే రూ.402 కోట్లతో పరిపాలనా అనుమతులొచ్చాయి
- అప్పటిదాకా ప్రస్తుత క్యాంపస్‌లోనే కొనసాగించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి



హైదరాబాద్, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు. విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నదని ఆదివారం ఒక ప్రకటనలో

మిగతా 2వ పేజిలో..



## ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

2వ పేజిలో..

## సీజ్‌ఫైర్‌కు రష్యా, ఉక్రెయిన్ ఓకే: ట్రంప్

హైదరాబాద్, అక్టోబరు 11తరంగాలు న్యూస్ ప్రతినిధి: కాల్పుల విరమణకు రష్యా, ఉక్రెయిన్ ఒప్పుకున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో తెలిపారు. ఆ ఒప్పందం వెంటనే అమల్లోకి వచ్చిందని

మిగతా 2వ పేజిలో..

## సీజర్ మెమో ఇవ్వకుండానే ఫోన్లు లాక్కున్నారు: సీజేపీ

2వ పేజిలో..

## ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్!

నేతలు ఆదివారం రాత్రే ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. గోవా రాజధాని పనాజీలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న సీఎం రేవంత్.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లిపోయారు.టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు తదితర 60 మందికి పైగా నాయకులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వెళ్లారు. ఇండీ కూటమి తలపెట్టిన నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి రావాలంటూ మంత్రులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలను ఏఐసీసీ ఆదేశించిన నేపథ్యంలో అంతా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## బీజేపీ రావణుడైతే.. కాంగ్రెస్ రాముడు

పాల్గొన్నారు. చీఫెన్స్ స్మారకం నుంచి కున్కోలిమ్ బస్టాండ్ వరకు సాగిన యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు.ఢిల్లీలో నిరసన కార్యక్రమాల నేపథ్యంలో రాహుల్ గాంధీ గోవాకు రాలేకపోయారని, దాంతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనను రాహుల్ గాంధీ ప్రతినిధిగా తనను పంపారని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తుంటే.. ప్రధాని మోదీ ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆరోపించారు. ఇప్పటికే గోవాలో రెండు సార్లు బీజేపీని గెలిపించి మోసపోయిన ప్రజలు.. ఆ పార్టీ పాలనతో విసిగి పోయారన్నారు. ఇక్కడ మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే.. గోవా ప్రజలు పరాయివారిగా మారిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గోవా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అని ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. ప్రమోద్ సావంత్ గోవాను అభివృద్ధి చేయకుండా ప్రజల ఆస్తులను ఇతరులకు అప్పగించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

గోవాలో నిరుద్యోగిత తీవ్రంగా ఉందన్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక నిరుద్యోగ యువకులు కొందరు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో గోవా.. ఒక డ్రగ్స్ స్టోర్‌గా మారిందన్నారు. 2023కు ముందు హైదరాబాద్ కూడా డ్రగ్స్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేకంగా ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. డ్రగ్స్‌లో కొంత భాగం గోవా నుంచి వస్తున్నట్లు గుర్తించి, ప్రత్యేక బృందాన్ని పంపగా పెద్ద ఎత్తున స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ క్రమంలో పలువురు నైజీరియన్లనూ అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నషా ముక్త్ భారత్ అని మాట్లాడుతున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. ఆ పనిని గోవాలో ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్‌కు పోలీసులతో పాటు ఈడీ, సీబీఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థల మద్దతు ఉన్నప్పటికీ డ్రగ్స్ సమస్యను ఎందుకు నియంత్రించలేకపోతున్నారని నిలదీశారు.

" గోవాను డ్రగ్స్ పెడ్లర్స్ అడ్డాగా మార్చారు. ఇది గోవాకు కీర్తిని తెచ్చి పెడుతుందా.. లేక పేరు చెడగొడుతుందా?" అని ప్రశ్నించారు. గోవా యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు.. గోవా పేరు చెడిపోవద్దన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. గోవాలో కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఏ పార్టీకి ఓటు వేసినా అది బీజేపీకే చేరుతుందన్నారు. గోవాలో డ్రగ్స్ లార్డ్స్.. ల్యాండ్ మాఫియా రాజ్యమేలాలా.? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలా ? అన్నది ఇక్కడి ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గోవాలో కాంగ్రెస్ ప్రభుత్వం... కాంగ్రెస్ పార్టీ కోసం కాదని, ప్రజల కోసం రావాల్సిన అవసరం ఉందన్నారు. గోవా ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు మాత్రమే ఓటు వేసి గెలిపించాలన్నారు. చిన్నపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఓటు వేస్తే అది బీజేపీకే లాభం చేకూరుస్తుందన్నారు.ప్రతిపక్ష ఓట్లను చీల్చేందుకే చిన్న పార్టీలను బీజేపీ ప్రోత్సహిస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. బీజేపీకి ఐటీ, సీబీఐ, ఈడీ తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థలు ముందుండి పని చేస్తాయని.. ఇప్పుడు వాటితో కూడా ఆ పార్టీకి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అందుకే జ్ఞానేశ్ కుమారు పేరుతో ప్రధాని మోదీ ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నైరుతీ రుతుపవనాలు ముందుగా కేరళ, ఆ తర్వాత గోవాలోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. అలాగే 2026లో కేరళంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, 2027లో గోవాలో ఏర్పాటు కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గోవా నుంచి నేరుగా ఢిల్లీ ఎర్రకోటపై మూడు రంగుల జెండా ఎగరడం ఖాయమన్నారు.

## సీజర్ మెమో ఇవ్వకుండానే ఫోన్లు లాక్కున్నారు: సీజేపీ

న్యూఢిల్లీ, అక్టోబరు 11పోలీసులు తమకు సీజర్ మెమో ఇవ్వకుండానే తమ ఫోన్లను లాక్కున్నారని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కోకన్వీనర్ సౌరవ్ దాస్ ఆరోపించారు. తమ ఫోన్లను హ్యాక్ చేసి లేదా క్లోన్ చేసి ఉండవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తమకు అధికారిక నోటీసు ఇవ్వకుండానే నిర్బంధించారని ఆయన చెప్పారు. ఆదివారం పోలీసుల నిర్బంధం నుంచి విడుదలైన తర్వాత ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో మీడియాతో దాస్ మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారికి జరిగినట్లుగానే సీజేపీ నేతలకూ జరిగిందన్నారు. "కేంద్రంపై గళమెత్తిన వారికి ఏం జరిగిందో గతంలో మనం చూశాం. ఇప్పుడు కూడా మాకూ అలాగే జరుగుతోందని భయపడుతున్నాం. ఎలాంటి సీజర్ నోటీసు ఇవ్వకుండానే పోలీసులు మా ఫోన్లను లాక్కున్నారు. ఇప్పుడు వాటిని హ్యాక్ చేసి ఉండవచ్చు. లేదా క్లోనింగ్ చేసి ఉండవచ్చు. మా ఫోన్లను ఉన్న సమాచారాన్ని సేకరించి దానిని సాక్ష్యాధారాలుగా చూపే ప్రయత్నం జరగవచ్చు. మమ్మల్ని నిర్బంధించే ముందు కనీసం లీగల్ నోటీసు కూడా ఇవ్వలేదు. అలాగే లాయర్లను సంప్రదించే టైం కూడా ఇవ్వలేదు" అనిదాస్ వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి సృష్టించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని, వ్యవస్థలన్నింటినీ ప్రజలకు వ్యతిరేకంగా వాడుకుంటోందని విమర్శించారు. వాస్తవానికి నిరసనకారులను అడ్డుకోవడం బదులుగా చర్చలకు తమను ఆహ్వానించి ఉంటే బాగుండేదన్నారు. మరో సీజేపీ నేత అశుతోష్ రంకా మాట్లాడుతూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనను ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తమకు వ్యతిరేకంగా మార్చుకున్నారని ఆరోపించారు. గత 72 గంటల్లో దేశంలో జరిగిన పరిణామాలు ప్రజలకు ఎమర్జెన్సీని గుర్తుకు తెచ్చాయన్నారు. "1975లో కూడా రైళ్లను బంద్ చేయలేదు. కానీ, మోదీ సర్కారు రైళ్లను మూయించి ఆందోళనకారులు ఢిల్లీకి రాకుండా అడ్డుకుంది" అని రంకా పేర్కొన్నారు.

## జిబూతీ తీరంలో పడవ బోల్తా..109 మంది మృతి

మునిగిపోవడంతో 109 మంది వలసదారులు జలసమాధి అయ్యారు. మృతుల్లో 15మంది చిన్నారులు ఉన్నారు. మరో 116 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదం నుంచి 80మందికి పైగా ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, వీరందరినీ ఇథియోపియా దేశస్థులుగా గుర్తించారు. గురువారం అర్ధరాత్రి పడవ బోల్తా పడినట్లు తెలుస్తోంది. పడవ జిబూతీ నుంచి యెమన్ వైపు ప్రయాణిస్తుండగా ప్రమాదం సంభవించింది. ఆఫ్రికా దేశాలైన ఇ?థియోపియా, సోమాలియా నుంచి ఏటా వేలాది మంది ఉపాధి, సురక్షిత జీవనం కోసం జిబూతీ మీదుగా 'బాబ్ ఎల్ మండెబ్' జలసంధి దాటి గల్ఫ్ దేశాలకు ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలో చాలా సార్లు ప్రమాదాలు సంభవించాయి.

## 'ఓటు చోరీ'పై నేడు ఇండి కూటమి ఆందోళన

మంది పోలీసు, పారామిలిటరీ బలగాల మోహరింపు కొనసాగుతోంది. ఎక్కడా చిన్న నిరసన కూడా కనిపించకుండా బారికేడ్లు, ట్రాఫిక్ మళ్లింపులు, బలగాల తనిఖీలతో కట్టుదిట్టం చేస్తున్నారు. ఆదివారం వామపక్ష విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శనలు చేపట్టగా.. పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఇండి కూటమి ఆందోళనతో పరిస్థితి ఎలా మారుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం ఆదివారం కూడా ఢిల్లీలో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించింది. ఎక్కడ చిన్న నిరసన కూడా నిర్వహించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఊరేగింపుగా బయలు దేరిన వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. కన్నాట్ ప్లేస్, జంతర్ మంతర్, మండీ హౌజ్, పటేల్ చౌక్, మధురా రోడ్, సుప్రీంకోర్టు ఆశ్రమం, లాజపత్‌నగర్ మెట్రోస్టేషన్ తదితర 30 ప్రాంతాల్లో బారికేడ్లు పెట్టారు. ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. దీనితో అనేక చోట్ల వాహనదారులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు.

### నేడు 'ఇండి' ర్యాలీ

సోమవారం ఇండి కూటమి ఢిల్లీలో నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కనాట్‌ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ నిర్వహించి.. సీజేఐ సూర్యకాంత్‌కు వినతిపత్రం సమర్పించాలని కూటమి నేతలు నిర్ణయించారు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది కార్యకర్తలు, ముఖ్యంగా యువత ఈ ఆందోళనలో పాల్గొనాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది. తెలంగాణ, కర్ణాటక, కేరళం రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్, సతీశన్‌తోపాటు పెద్ద సంఖ్యలో నేతలు ఢిల్లీకి రానున్నారు. మొత్తం పార్టీ ఎంపీలంతా ఢిల్లీ చేరుకోవాల్సిందిగా కాంగ్రెస్ నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగట?్రసతోపాటు ఇతర మిత్రపక్షాల నేతలు, కార్యకర్తలు కూడా ఢిల్లీకి చేరుకోనున్నారు. "సోమవారం పార్టీలకు, కులమతాలు, రాష్ట్రాలకు అతీతంగా భారతీయులుగా సుప్రీంకోర్టు వైపు పాదయాత్రగా సాగుతాం. యువత స్వరం ఇప్పుడు మరింత ప్రతిధ్వనిస్తుంది" అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమల్లో ఉందని ఖర్గే విమర్శించారు.

### ప్రతిపక్ష నేతలతో భేటీకి సీజేఐ నిరాకరణ!

సోమవారం తనను కలిసేందుకు సమయం కోరిన ప్రతిపక్ష నేతలు రాహుల్, ఖర్గేల విజ్ఞప్తిని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించినట్టు సమాచారం. చీఫ్ జస్టిస్ తన నిర్ణయాన్ని ప్రతిపక్ష నేతల అధికారిక ఈ-మెయిల్ చిరునామాలకు పంపారని, భేటీని నిరాకరించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. తిరస్కరణకు కారణాలు వెల్లడించలేదు.

## సిరిసిల్ల జేఎన్టీయూ సమస్యలపై దృష్టిపెట్టండి

గుర్తుచేశారు. తమ ప్రభుత్వ హయాంలో మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమి కేటాయించామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభంకాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతున్నదని తెలిపారు.

### ప్రైవేట్ భవనంలోకి తరలించొద్దు

కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేట్ భవనానికి తరలించే ప్రతిపాదనల వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలను నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు. ఈ నేపథ్యంలో మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కోరారు.తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు చుట్టుపకల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

## సీజ్‌ఫైర్‌కు రష్యా, ఉక్రెయిన్ ఓకే: ట్రంప్

చెప్పారు. "కాల్పుల విరమణకు రష్యా, ఉక్రెయిన్ ఒప్పుకున్నాయి. ఈ ఒప్పందం వెంటనే అమల్లోకి వచ్చింది. అయితే, ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించరాదు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం గత కొద్ది నెలలుగా నేను శ్రమిస్తున్నాను " అని ట్రంప్ పేర్కొన్నారు. కాగా.. ఆ ఒప్పందం ఎప్పుడు జరిగిందన్న విషయాన్ని ట్రంప్ వెల్లడించలేదు. అలాగే, దానిని ఏవిధంగా అమలు చేస్తారో కూడా ఆయన చెప్పలేదు. రష్యా కూడా ఈ ఒప్పందంపై స్పందించలేదు.

### అది నాకు మంచి వార్త: జెలెన్‌స్కీ

కాల్పుల విరమణకు రష్యా, ఉక్రెయిన్ మధ్య ఒప్పందం కుదిరిందని డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ స్పందించారు. అది తనకు మంచి వార్త అని ఆయన చెప్పారు. కాగా.. ఆ ప్రకటన చేయడానికి ముందు జెలెన్‌స్కీతో ట్రంప్ మాట్లాడారు. కాల్పుల విరమణకు సంబంధించి ఉక్రెయిన్‌కు రెండు నెలల పాటు గడువు ఇవ్వాల్సిందిగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పాలని ట్రంప్‌ను జెలెన్‌స్కీ కోరారు. "మాకు 60 రోజులు గడువు ఇవ్వాలని పుతిన్‌కు చెప్పండి. ఆ సమయంలో మేము ఎన్నికలు నిర్వహిస్తాం" అని జెలెన్‌స్కీ అన్నారు. కాగా.. 2019 నుంచి ఉక్రెయిన్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనందున ఆ దేశానికి కొత్త ప్రెసిడెంట్ అవసరమని ట్రంప్ అంతకుముందు వ్యాఖ్యానించారు. ఆయన ఈ వ్యాఖ్య చేసిన కొన్ని గంటల్లోనే కాల్పుల విరమణ ఒప్పందంపైనా ప్రకటన చేశారు.

## ఎమర్జెన్సీ గురించి రాహుల్ ముందు నేర్చుకోవాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఇప్పుడున్నది ఎమర్జెన్సీ కాదు, ముందు జాగ్రత్త చర్యలేనన్న కిషన్ రెడ్డి
- ప్రజాస్వామ్యంపై పాఠాలు చెప్పే అర్హత కాంగ్రెస్‌కు లేదని విమర్శ
- తెలంగాణకు వచ్చి చూడాలంటూ రాహుల్ గాంధీకి సవాల్
- బీజేపీ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ అడ్డుకుంటోందని ఆరోపణ
- దేశంలో అశాంతికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని వ్యాఖ్య

హైదరాబాద్, అక్టోబర్ 11 నిజమైన ఎమర్జెన్సీ అంటే ఏమిటో, ఆ సమయంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో రాహుల్ గాంధీ ముందుగా తెలుసుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హితవు పలికారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీజేపీని ఎలా అణచివేస్తోందో స్వయంగా చూడటానికి రావాలని ఆయన రాహుల్‌ను ఆహ్వానించారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలను, 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీతో విపక్షాలు పోల్చడంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఇవి ఎమర్జెన్సీ కాదని, దేశంలో అశాంతి సృష్టించేందుకు కొన్ని దేశ వ్యతిరేక, అంతర్జాతీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందుకే ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విపక్షాలు లేనిపోని సమస్యలను సృష్టించి వ్యవస్థను దెబ్బతీయాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యం పేరుతో కాంగ్రెస్ పార్టీ తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. "1975లో కాంగ్రెస్ వేలాది మందిని జైళ్లలో పెట్టింది, మీడియాపై నిషేధం విధించింది, పౌరుల హక్కులను కాలరాసింది" అని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో తాము శాంతియుతంగా కార్యక్రమాలు చేయాలన్నా హైకోర్టు అనుమతి తీసుకోవాల్సి వస్తోందని, ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎలాంటి ఆంక్షలు విధిస్తోందో రాహుల్ వచ్చి చూడాలని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు సేవ చేయడం, వైద్య శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నామని ఆయన వివరించారు.

## రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం, అక్టోబరు 11 మలక్కా జలసంధి, పరిసరాల్లో ఆవరించిన ఉపరితల ఆవర్తనం అక్కడే స్థిరంగా కొనసాగుతున్నది. ఇది సోమవారం నాటికి అండమాన్ సముద్రంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడనుంది. తరువాత మూడు, నాలుగు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా పయనించి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర దిశగా వచ్చే క్రమంలో బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో అనేక చోట్ల ఎండ తీవ్రత కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యాయి. కర్నూలులో 37.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండతీవ్రతతో అక్కడక్కడ ఉరుములతో వర్షాలు కురిశాయి. రానున్న రెండు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

## నాలుగైదు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు

**నేను పోటీ చేయటంపై అధిష్ఠానం నిర్ణయిస్తుంది**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

హైదరాబాద్, అక్టోబరు 11 రాష్ట్రంలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తమ పార్టీ అభ్యర్థులను నాలుగైదు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా వద్దా? అనేది జాతీయ నాయకత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీయే గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈసారి టికెట్ల కోసం తీవ్ర పోటీ ఉందని, ఆశావహుల వివరాలను అధిష్ఠానానికి పంపినట్లు వెల్లడించారు.

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుందని, ఎన్నికల కమిషనర్లను రాజకీయ బానిసలుగా మార్చిన చరిత్ర ఆ పార్టీదని ధ్వజమెత్తారు. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, భారత్ మాత్రం 7.8 శాతం వృద్ధిరేటుతో దూసుకుపోతోందని చెప్పారు. ప్రభుత్వ అధినేతగా (సీఎం, పీఎంగా) ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాంచందర్‌రావు అధ్యక్షతన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. మోదీకి అభినందనలు తెలియజేస్తూ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించారు.

## సిద్దిపేట గడ్డ నుంచే మరో ఉద్యమం

**మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు**

**నీళ్లున్నా పంటలను ఎండబెడుతున్నారు: హరీశ్‌రావు**

సిద్దిపేట, అక్టోబరు 11 "నాడు తెలంగాణ ఉద్యమానికి, తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుకు సిద్దిపేటనే వేదికైంది. రేపు మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడానికి కూడా ఈ గడ్డ నుంచే ఉద్యమం మొదలవుతుంది" అని బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సిద్దిపేటలో దశాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. గోదావరి, కృష్ణా జలాల్లో పుష్కలంగా నీరున్నా పంటలను ఎంబెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. ఇది కాలంతో వచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఆరోపించారు. మళ్లీ పాతరోజులు తెస్తానని అన్నట్లుగానే రేవంత్ చేశారన్నారు.కరెంటు కోతలు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం, మోటార్లు కాలడం, యూరియా కోసం చెప్పుల వరుసలు, పంటలు ఎండడం అన్నీకూడా పాతరోజులను తలపిస్తున్నాయని పేర్కొన్నారు. 9నెలల క్రితమే ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా చర్యలు తీసుకోలేదని..తన బావమరిదికి బొగ్గు టెండర్లు కట్టబెట్టేందుకు బొగ్గు ఉత్పత్తి ఆలస్యం చేయడంతో విద్యుత్ కోతలు తలెత్తుతున్నాయన్నారు. పదేళ్ల క్రితం కొత్త జిల్లాలు ఏర్పడగా.. సంబరాలు జరిపితే కేసీఆర్‌కు పేరొస్తుందని ప్రభుత్వం తరపున కనీస వేడుకలు చేయలేదని ఆయన విమర్శించారు. కాగా ఈ వేడుకల్లో కేసీఆర్ చిత్రపటానికి రంగనాయకసాగర్ గోదావరి జలాలతో అభిషేకం చేశారు. తెలంగాణ వచ్చాకనే నలభై ఏళ్ల నినాదాలైన సిద్దిపేట జిల్లా ఏర్పాటు, గోదావరి జలాలు, రైలు సౌకర్యం సాకారమైందని వివరించారు.

THARANGALU DAILY NEWS
సోమవారం, 12 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా కార్యదర్శిగా బండ నాగరాజు నియామకం

**రఘునాథపల్లి:అక్టోబర్,11(తరంగాలు న్యూస్ )**



జనగామ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన బండ నాగరాజు నియమితులయ్యారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు సూచనలతో రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మార్గదర్శకత్వంలో ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ తెలిపారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జనగామ జిల్లా ఇంచార్జ్ నీలం భాస్కర్ సూచనలతో, జిల్లా అధ్యక్షుడు జావీద్ పాషా సహకారంతో బండ నాగరాజుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలకు చట్టబద్ధంగా సమాచారాన్ని పొందే హక్కుపై చైతన్యం కల్పించడంలో కమిటీ లక్ష్యాలకు అనుగుణంగా నాగరాజు కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన బండ నాగరాజుకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు..

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా కార్యదర్శిగా బండ నాగరాజు నియామకం



రఘునాథపల్లి:అక్టోబర్,11(తరంగాలు న్యూస్ )
జనగామ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శిగా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన బండ నాగరాజు నియమితులయ్యారు. కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు సూచనలతో రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మార్గదర్శకత్వంలో ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర కార్యదర్శి గోపాల్ దాస్ ఉపేందర్ తెలిపారు.రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జనగామ జిల్లా ఇంచార్జ్ నీలం భాస్కర్ సూచనలతో, జిల్లా అధ్యక్షుడు జావీద్ పాషా సహకారంతో బండ నాగరాజుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలకు చట్టబద్ధంగా సమాచారాన్ని పొందే హక్కుపై చైతన్యం కల్పించడంలో కమిటీ లక్ష్యాలకు అనుగుణంగా నాగరాజు కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన బండ నాగరాజుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు..

## మృతుని కుటుంబానికి అర్థిక సహాయం అందజేత

- **యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి అక్టోబర్ 11 తరంగాలు**



వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ జేఆర్ సభ్యులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ల

## పెన్షనర్ల సహనానికి పరీక్ష

- **13న కీలక నిర్ణయం దిశగా అడుగులు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా ఈ నెల 13న జరగనున్న చలో సెక్రటేరియట్ ముట్టడిని జయప్రదం చేయాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రీనారాయణ పిలుపునిచ్చారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 మార్చి తర్వాత విరమణ పొందిన 26,673 మంది బకాయిలను ఏకమొత్తంలో ఇవ్వాలని, వైద్య ఖర్చులు అందక 127 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.16 వేల కోట్ల బకాయిలను, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి. మురళీధర స్వామి, జి. వెంకటేశ్వర్లు, ఐ.వి.రమణయ్య, రత్నమాచారి, బైరి ఉపేందర్, చంద్రయ్య, లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదికలో బొట్టపల్లి శ్రీనివాస్‌కు కీలక బాధ్యతలు



రఘునాథపల్లి:అక్టోబర్,11
(తరంగాలు న్యూస్) జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన బొట్టపల్లి శ్రీనివాస్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జనగామ జిల్లా కన్వీనర్‌గా నియమించారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో శ్రీనివాస్ క్రియాశీలకంగా పాల్గొని పలు కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషించారు. ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడుపల్ల రవికుమార్ తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం పాటుపడుతూ, వారి హక్కుల సాధనకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు..

## జనగామలో జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు

రఘునాథపల్లి :అక్టోబర్,11(తరంగాలు న్యూస్)
జనగామ పట్టణంలోని ప్రెస్టన్ కళాశాలలో బుధవారం రోజున సీనియర్ పురుషులు,మహిళల కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు వై. కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన మహిళల జట్టు సత్తుపల్లిలో జరిగే 73వ తెలంగాణ అంతర్‌జిల్లాల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటుందని పేర్కొన్నారు.ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఉదయం 9 గంటలలోపు ప్రెస్టన్ కళాశాలకు చేరుకోవాలని సూచించారు. పురుషుల విభాగంలో 85 కిలోలు, మహిళల విభాగంలో 75 కిలోల బరువు పరిమితి ఉంటుందని తెలిపారు.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:9010255898, 9963863436

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్య విభాగంలో శిక్షణ



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి అక్టోబర్ 11 తరంగాలు**
వలిగొండ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సెలవుల ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విభాగానికి చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు లక్ష్మి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అండ్ స్టూడియోను సందర్శించారు.ఈ సందర్భంగా స్టూడియో యజమాని మహేష్,వృత్తి విద్య ఉపాధ్యాయులు వల్లాల ప్రభాకర్ విద్యార్థులకు డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్,ఫోటో ఎడిటింగ్,ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్లెక్సీ డిజైనింగ్, ప్రింటింగ్ ప్రక్రియ,డిజైన్ సాఫ్ట్‌వేర్ వినియోగం,స్టూడియో నిర్వహణ వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు.మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉద్యోగ,స్వయం ఉపాధి అవకాశాల గురించి వివరించారు.ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాస్తవ పనుల్లో ఎలా ఉపయోగించాలో తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ వృత్తి విద్యా ఉపాధ్యాయులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలి

- **బిఆర్ఎస్ నాయకులు -మోటూరి రవి**



**నర్సంపేట:11(తరంగాలు ప్రతినిధి)**
నర్సంపేట రూరల్ మండలంలోని గురిజాల గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాట్లు వేసి నీళ్ళు లేక ఎండిపోతున్న పంటలను రైతులతో కలిసి బి.ఆర్.ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మోటూరి రవి మాట్లాడుతూ గురిజాల లో చాలామంది రైతులు వరి మరియు ఇతర పంటలు సాగు చేశారని నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో అధిక వర్షాలు పడి రైతులు నష్టపోతే స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ఆరోజు రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు గడ్డం కొమురయ్య,బండారి రమేష్,మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,అల్లి రవి,మాజీ ఉప సర్పంచ్ మంచిక హరీష్,వార్డు సభ్యుడు గజ్జి రాము,గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి,యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్,సీనియర్ నాయకులు మర్ద నవీన్,నీలం కృష్ణమూర్తి,ఎడ రమేష్,మాటూరి రవీంద్ర చారి,యశోద నర్సింగం, ఆకుల అశోక్,దూడల ప్రవీణ్,శ్రీరామోజు బ్రహ్మచారి,బండారి అశోక్,చిర్ర యాకూబ్,చిర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదారపు వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

- **బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు -బాల్నే వెంకన్న**



**నర్సంపేట:11(తరంగాలు ప్రతినిధి)**
చెన్నారావుపేట మండలం లోని లింగగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్ తండ్రి మాదారపు వెంకటయ్య గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మాదారపు వెంకటయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న పరామర్శించారు. అనంతరం మాజీ జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకొని మాదారపు శ్రీనివాస్ తో మాట్లాడి పరామర్శించారు.పరామర్శించిన వారిలో మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి,స్థానిక సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్,మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మి రాజన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వనాల మోహన్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు విష్ణు, గ్రామ పార్టీ కార్యదర్శి అనుముల అశోక్, వార్డు మెంబర్లు పులి కవిత రమేష్,కరకాల అఖిల్, మాదారపు బాబు, యూత్ నాయకులు రామ్ పటేల్, కందిగడ్డ మాజీ సర్పంచ్ గుగులోతు స్వామి నాయక్, కృష్ణ,మోహన్,ప్రభాకర్ వెంకన్న,గ్రామ పార్టీ నాయకులు,పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండాను తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి

- కోరుకొప్పుల నగేష్ గౌడ్
- బిజెపి మండల అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు)**: మండలం లోని ఉప్పుగల్లు గ్రామంలో బిజెపి వార్డ్ సభ్యులు నేరెళ్ల రాజు ఇంటి ముందు ఏర్పాటు చేసిన బిజెపి జెండా గద్దె పైన ఆవిష్కరించి ఉన్న బిజెపి జెండాను ఉద్దేశ్య పూర్వకంగా తొలగించిన విషయం తెలుసుకొని వెళ్ళి ఉప్పుగల్లు బిజెపి నాయకులతో కలిసి బిజెపి జెండా స్తూపాన్ని పరిశీలించడం జరిగింది.జెండకి ఉపయోగించిన దారాన్ని తొలగించిన వారిని గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు గాదేపాక శ్వేత,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ బుర్ర తిరుపతి గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు వార్డ్ సభ్యులు నేరెళ్ల రాజు,మండల ప్రధాన కార్యదర్శి అన్నేపు రమేష్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ప్రముఖ్ బైరు పవన్ గౌడ్,బూత్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్,బీజేవైఎం మండల నాయకులు కోరుకొప్పుల నరేష్ గౌడ్, గట్టు భరత్ గౌడ్,శివ యాదవ్ లు, పాల్గొనడం జరిగింది

## ఉమ్మడి సమస్యలకు తొలి అడుగు

- **ఎంప్లాయిస్, టీచర్స్, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(తరంగాలు ):**
మహబూబాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొదటి సమావేశం నిర్వహించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. వారి సమస్యలను ఉమ్మడిగా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షుడిగా డా.పుచ్చ రామ్మూర్తి, అధ్యక్షులుగా బొక్క మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాయిని అనిల్, ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటస్వామి, బొప్పి శ్రీనివాసరెడ్డి, కక్కిం లక్ష్మారెడ్డి, కార్యదర్శులుగా గంద్రకోట అనిల్, లక్ష్మీరావ్, భీముడు, మహిళా అధ్యక్షురాలిగా డోలి చంద్రకళ, ట్రెజరర్ గా యంచి లక్ష్మీ రామకృష్ణ, సలహాదారులుగా వంగా రామన్న, పింగిళి శ్రీనివాస్, సభ్యులుగా గోపు శ్రీను,పెల్లి తిరుపతిరావు, పుచ్చనబోయిన సత్యం తదితరులు ఎన్నికయ్యారు. ఈ ఎంపిక తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్, దేవయ్య, శ్రీనివాసులు, పుల్లయ్య, అమ్మగారి ఆధ్వర్యంలో జరిగింది.

# బాలికల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన శిక్ష

- బాలిక.. బ్రతకాలి, చదవాలి, ఎదగాలి, నాయకత్వం వహించాలి!!
- 'నేను బాలికను ! నేనే మార్పుకు నాయకత్వం వహిస్తాను!!'
- 2026 సంవత్సర నినాదం.



**తొర్రూరు, అక్టోబర్ 11 తరంగాలు**
దేశ రాజ్యాంగం చట్ట ప్రకారం బాలికల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠినమైన శిక్షలు అనుభవించాల్సి వస్తుందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనికెన కుమారస్వామి హెచ్చరించారు.క్టోబర్ 11, అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు తొర్రూరు డివిజన్ కేంద్రంలో దొనికెన విలేఖరులతో మాట్లాడుతూ బాలిక పుట్టాలి, బతకాలి, చదవాలి, ఎదగాలి, నాయకత్వం వహించాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి 2011వ సంవత్సరంలో అక్టోబర్ 11వ తేదీని అంతర్జాతీయ బాలిక దినోత్సవంగా ప్రకటించి, 2012 లో అమలులోకి తెచ్చిందని దొనికెన తెలిపారు. ఈ నేపథ్యంలోనే 'అంతరాయం లేని బాలికా విద్య, బాలికా వివక్షతకు వ్యతిరేకం, బాలికా ఆరోగ్యం మరియు భద్రత, బాలికా నాయకత్వం పెంపుదల' అనే నాలుగు మూల సూత్రాలపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో 2026వ సంవత్సరాన్ని 'ది గర్ల్ ఐ యామ్, ది చేంజ్ ఐ లీడ్' (నేను బాలికను, నేనే మార్పుకు నాయకత్వం వహిస్తాను) అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని దొనికెన చెప్పారు.ఈ సందర్భంగా బాలికల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దొనికెన పిలుపునిచ్చారు.ముఖ్యంగా 1).18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేసినా, బాల్య వివాహాలను ప్రోత్సహించినా అలాంటి వారికి చట్ట ప్రకారం 2 ఏండ్ల వరకు జైలుశిక్షతో పాటు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారని, 2).బాలికలపై అత్యాచారయత్నం గానీ అత్యాచారాలు గానీ చేసినా లేదా లైంగికంగా వేధించినా చట్ట ప్రకారం కనీసం 10 ఏళ్ల నుండి జీవితఖైదు వరకు కొన్ని కొన్ని సందర్భాల్లో ఉరిశిక్ష కూడా వేస్తారని, 3).బాలికలను ఎలాంటి కారణాలతోనైనా చదువుకు దూరం చేసిన వారికి పోలీసుల సహకారంతో బాలల హక్కుల పరిరక్షణ సమితి జోక్యం చేసుకొని వివిధ రకాలుగా కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని, 4).బాలికలు లింగ వివక్షతకు గురైనా, లింగ నిర్ధారణ పరీక్షలు చేసి భ్రూణ హత్యలకు పాల్పడినా, మరే విధంగానైనా ఆడ శిశువు పుట్టుకను నిరోధించినా, 5).బాలికలను కార్మికులుగా పెట్టుకున్నా, బాల కార్మికులుగా చేసినా అట్టి వారికి 6 నెలల నుంచి 2 ఏళ్ల జైలుశిక్షతో పాటు 10 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తారని, శిక్ష అనుభవించిన వారు రెండవసారి కూడా అలాగే చేస్తే 5 ఏళ్ల కఠిన జైలుశిక్ష విధిస్తారని ఇవే కాకుండా మరికొన్ని శిక్షలు కూడా ఉంటాయని దొనికెన వివరించారు.బాలల హక్కులకు ఎక్కడైనా, ఎప్పుడైనా భంగం కలిగినట్లు గుర్తించిన ఎవ్వరైనా స్థానిక పోలీస్ స్టేషన్లో గానీ, షీ టీం కు గానీ ఫిర్యాదు చేయవచ్చని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు గానీ, 100 కు గానీ, బాలల హక్కుల పరిరక్షణ సమితికి గానీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి గానీ ఫోన్ చేసి చెప్పవచ్చని, అలా చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని దొనికెన కుమారస్వామి సూచించారు.దేశంలో పురుషులు, స్త్రీల నిష్పత్తిలో చాలా వ్యత్యాసం ఉందని పురుషులు 1000 మంది ఉంటే స్త్రీలు 988 మంది మాత్రమే ఉన్నారని, ఇది దేశంలో పరిష్కారం కాని అనేక సామాజిక సమస్యల్లో ఒకటని, ఇది ఇలాగే కొనసాగితే సమాజానికి పెను ముప్పు ఉంటుందని, ఇది మానవ తప్పిదమేనని, సమాజం అంతా కలిసికట్టుగా ఉండి పరిష్కరించేదేనని, దీని పరిష్కారం మనందరి చేతుల్లోనే ఉన్నందున ఇప్పటికైనా సమాజం మారి, ప్రతి ఆడ శిశువును, బాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా చూడడం మనందరి కర్తవ్యమని దొనికెన హితవు పలికారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- మహబూబాబాద్ జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తి
- దశాబ్దం క్రితం పడిన ఒక అడుగు నేటికీ కొనసాగుతున్న కృతజ్ఞత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 11(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా, జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గారికి బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. 2016 అక్టోబర్ 11న మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడిన చారిత్రక దినాన్ని గుర్తుచేసుకుంటూ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భూక్య రాంజీ షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో మహబూబాబాద్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మహబూబాబాద్‌ను జిల్లాగా ప్రకటించి ప్రజల కలలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి వేణు, ఏర్పుల హుస్సేన్, షేక్ గౌస్, పోలేపొంగు సర్వయ్య, సదన బోయిన శ్రీకాంత్, గుండెపల్లి నవీన్, జింక ఎల్లయ్య, ఆదిముల ప్రతాప్, తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పొంగులేటి



**పాలేరు ఆర్సీ, అక్టోబర్ 11 (తరంగాలు) :** కూసుమంచి మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సునీల్‌దత్‌లతో కలిసి లబ్ధిదారులకు మొత్తం రూ.30,03,480 విలువ చేసే చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా ప్రజా పాలన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, మహిపాల్ . పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బోడు పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీవెంకన్న బాబు





### సిబ్బందికి కీలక ఆదేశాలు

**ఇల్లందు ప్రతినిధి, అక్టోబర్ 11, ( తరంగాలు):**
ఆదివారం బోడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించిన డి.ఎస్.పి యు వెంకన్న బాబు. ఈ సందర్భంగా పోలీస్ స్టేష న్‌లోని వివిధ రికార్డులు, స్టేషన్ పరిసరాలు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. తెలం గాణ స్పెషల్ పోలీస్ ( టిజిఎస్ పి ) సిబ్బంది విధులు, గార్డ్ నిర్వహణను తనిఖీ చేయ డంతో పాటు పోలీస్ సిబ్బంది కిట్‌లను పరిశీలించి, సిబ్బం దితో పరేడ్ నిర్వహించారు. అనంతరం సిబ్బందితో మాట్లా డిన డీఎస్పీ , ప్రజలకు మెరు గైన పోలీస్ సేవలు అందిం చడంతో పాటు నేరాల నియం త్రణ, శాంతిభద్రతల పరిర క్షణలో అప్రమత్తంగా, బాధ్యతా యుతంగా వ్యవ హరించాలని సూచించారు.ఈ సందర్భంగా
డీఎస్పీ సిబ్బందికి పలు సూచ నలు చేశారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజ లకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. గంజాయి, మాదకద్ర వ్యాలపై ఉక్కుపాదం, గంజా యి అక్రమ రవాణా, విక్రయా లు, ఇతర మాదకద్ర వ్యాల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, విశ్వస నీయ సమాచారం సేకరించి, నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకో వాలని స్పష్టం చేశారు. అసాంఘిక శక్తులపై కఠిన వైఖరి,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, అల్లరి మూకలు, రౌడీ షీటర్లు ఇతర అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.బాధితులపట్ల స్నేహపూర్వక వైఖరి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమ స్యలను ఓపికగా వినాలని, వారితో గౌరవప్ర దంగా, స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతం గా స్పందించి చట్టబద్ధమైన పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు.5 ఎస్ విధానం తప్పనిసరిగా పాటిం చాలి, పోలీస్ స్టేషన్‌లో పరిశు భ్రత, క్రమబద్ధత, రికార్డులు, సామగ్రి నిర్వహణకు ప్రాధా న్యత ఇవ్వాలని, 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ స్టేషన్‌ను ఎల్ల ప్పుడూ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు.కిట్ తనిఖీ, పరేడ్‌తో అప్రమత్తత, పోలీస్ సిబ్బంది తమ కిట్‌లను ఎల్లప్పుడూ సిద్ధంగా, సక్రమం గా ఉంచుకోవాలని, పరేడ్ ద్వారా శారీరక దృఢత్వం, సమన్వయం, విధి నిర్వహ ణలో అప్రమత్తతను పెంపొం దించుకోవాలని సూచించారు. స్వీయ క్రమశిక్షణే పోలీస్ శాఖకు పునాది, ప్రతి సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ, సమయ పాలన, విధి నిబద్ధత, బాధ్యతా యుత ప్రవర్తనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వహించాలని డీఎస్పీ స్పష్టం చేశారు.ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సమన్వయం తో పనిచేస్తూ, ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండాలని డీఎస్పీ యు. వెంకన్న బాబు ఆదేశించారు.

## సాహితీ రంగంలో సమ్మెట వెంకటేశ్వర్లుకు జాతీయస్థాయి విజయదశమి పురస్కారం

- స్వర్ణ కంకణం, గోల్డ్ మెడల్‌తో ఘన సన్మానం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (తరంగాలు):**
మహబూబాబాద్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్త శ్రీ సమ్మెట వెంకటేశ్వర్లు సాహితీ రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా జాతీయస్థాయి 2026 విజయదశమి పురస్కారానికి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ సంగీత నాట్య కళావేదికలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆరో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 39 మందికి జాతీయస్థాయి 2026 విజయదశమి పురస్కారాలను ప్రదానం చేశారు. సాహిత్య, కళా రంగాలతో పాటు సంఘసేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న వారిని ఈ సందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మెట వెంకటేశ్వర్లుకు స్వర్ణ కంకణం, గోల్డ్ మెడల్, పురస్కార పత్రం, మెమెంటో అందజేయడంతో పాటు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.అంక విజయదుర్గా భవానీ (అక్షర సమీక్ష దినపత్రిక సంపాదకురాలు, సామాజిక కార్యకర్త), డా. దూడపాక శ్రీధర్ (కవి, గేయరచయిత, చిత్రకారుడు, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ అధ్యక్షుడు), డా. దీటి గోపాల కృష్ణయ్య (వినాయక ఫౌండేషన్ అధ్యక్షుడు) చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు.సాహితీ రంగంలో జాతీయస్థాయి పురస్కారం అందుకున్న సమ్మెట వెంకటేశ్వర్లుకు పలువురు సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేశారు.



## కేకులు కట్ చేయకుండా బెల్లం స్వీట్లతో వేడుక

- మొక్కలు బహుకరించి పర్యావరణ సందేశం
- తల్లిదండ్రుల పెళ్లిరోజును పిల్లలు ప్రత్యేకంగా జరుపుకుంటూ పర్యావరణ పరిరక్షణకు సందేశమిచ్చిన సంఘటన

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్‌లో చోటుచేసుకుంది. ఇందిరానగర్‌కు చెందిన ప్రకృతి ప్రేమికుడు, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న, స్రవంతి దంపతులు తమ వైవాహిక జీవితంలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా వారి కుమారుడు దైద హర్షిత్, కుమార్తెలు హర్షిత, హర్షిక కలిసి వినూత్నంగా పెళ్లిరోజు వేడుక నిర్వహించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేయకుండా బెల్లంతో తయారు చేసిన స్వీట్లు తినిపించారు. అనంతరం మొక్కలను బహుమతిగా అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలతో శుభాకాంక్షలు తెలియజేయడం



ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పిల్లలు మాట్లాడుతూ. తమ తల్లిదండ్రులు ఇప్పటివరకు పెళ్లిరోజు వేడుకలు జరుపుకోలేదని, తమ తల్లి ద్వారా పెళ్లిరోజు విషయం తెలుసుకుని ముగ్గురం కలిసి తమ జేబు ఖర్చుల కోసం దాచుకున్న డబ్బులతో ఈ వేడుక నిర్వహించినట్లు తెలిపారు తాము బాగుండాలని, తమ భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, వాటిని తమకు తెలియనివ్వకుండా ప్రేమగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. తమ చదువుల కోసం ఎంతో శ్రమిస్తున్న తల్లిదండ్రులకు పెళ్లిరోజు వేడుక నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాలను గుర్తించి వారితో ఆనందాన్ని పంచుకోవాలని పిల్లలు పిలుపునిచ్చారు. అదే విధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను బహుమతిగా అందించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేయాలని సూచించారు తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చిన దైద హర్షిత్, హర్షిత, హర్షికల ప్రయత్నం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

THARANGALU DAILY NEWS
సోమవారం, 12 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఘనంగా గానగంధర్వుడు ఎస్పీ బాలు వర్ధంతి





- స్వరమాధురి కల్చరల్ యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- స్వరమాధురి కల్చరల్ యూనిట్ మాలతి

**ఖమ్మం జిల్లా బ్యూరో, అక్టోబర్ 11,(తరంగాలు ):** ఖమ్మం : స్వరమాధురి కల్చరల్ యూనిట్ మాలతి ఆధ్వర్యంలో గానగంధర్వుడు, పద్మభూషణ్ బాలసుబ్రమణ్యం వర్ధంతి ఖమ్మం జడ్పీహాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జల్లా లక్ష్మీనారాయణ (న్యాయవాది) అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సెలువోజు చంద్రమౌళి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, కమర్తపు శ్రీధర్ సాయి శ్రీ హాస్పిటల్ అధినేత, కోమరాజు మాధవరావు స్వర సుధ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... భారతీయ చలనచిత్ర సంగీత సామ్రాజ్యంలో తన అద్వితీయ స్వరంతో ఐదు దశాబ్దాలకు పైగా కోట్లాది మందిని అలరించిన గానగంధర్వుడు,పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుతున్నారన్నారు. భౌతికంగా మన మధ్య లేకపోయినా, తను పాడిన వేలాది అమర గీతాల ద్వారా సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పలువురు ప్రముఖులు కొనియాడారు.ఈ సందర్భంగా పలుచోట్ల బాలు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలు సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో బాలు పాడిన క్లాసికల్, మెలోడీ, మాస్ పాటలతో 'స్వరార్చన' కార్యక్రమాలు నిర్వహించారు.ఐదు దశాబ్దాల అప్రతిహత ప్రస్థానంనేపథ్య గాయకుడిగా, నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, నిర్మాతగా బాలు బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు, తమిళం, కన్నడ, హిందీతో పాటు 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి, వీటిలో క్రిస్టియన్ పాటలు కూడా పాడటం ఒక విశేషమని, గిన్నిస్ రికార్డు సృష్టించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆరు జాతీయ అవార్డులు, 25 నంది అవార్డులతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ, పద్మభూషణ్,మరణానంతరం పద్మవిభూషణ్ పురస్కారాలను అందుకున్నారు.కరోనా మహమ్మారి కారణంగా 2020 సెప్టెంబర్ 25న చెన్నైలో కన్నుమూసిన సంగతి తెలిసిందే.బాలు భౌతిక కాయాన్ని వీడినప్పటికీ, సప్తస్వరాలు ఉన్నంత వరకు ఎస్పీ బాలు పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతూనే ఉంటుందని అభిమానులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది గాయని గాయకులు పాల్గొన్నారు.

# సర్వే మాత్రమే కాదు విచారణ కూడా చేయాలి






- భూక్య ఉపేంద్ర బాయి

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో అక్టోబర్ 11** : ఖమ్మం : పంచాయితీ రాజ్, రెవెన్యూ శాఖ అధికారులతో పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో కేవలం సర్వే మాత్రమే జరపకుండా ఆ గ్రామంలో భూ సంబంధిత కబ్జాలు, ఫిర్యాదులు, వివాదాలు, ప్రజా ప్రతినిధుల పాత్ర, పంచాయతీ కార్యదర్శి తోపాటు మండల స్థాయి అధికారుల భాగస్వామ్యం పై కూడా విచారణ చేయాలని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఇప్పటివరకు ఎంతమందికి పట్టాలు ఇచ్చారు ? అందులో అర్హులు ఎవరు? అనరులు ఎవరు ? బినామీలు ఎంతమంది ? మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ బంధువులు, అనుచరుల ఆధీనంలో ఎన్ని ప్లాట్లు ఉన్నాయి ? అసలు ఈ 192 సర్వేలో ఎంత ప్రభుత్వ భూమి ఉంది ? ఎంత భూమిని ప్లాట్ల రూపంలో కేటాయించారు ? ఇందులో ఎన్ని క్రయ విక్రయాలు జరిగాయి ? వీటిపై వచ్చిన ఫిర్యాదులపై ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎంతమందికి శిక్షించారు? సర్వే తో పాటు విచారణ కూడా చేసి ఈ విషయాలను గ్రామసభలో అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో అధికారులు పువ్వాడ ఉదయ్ నగర్ లో రెండు వేలకు పైగా పట్టాలు ఇచ్చారని చెబుతున్నది నిజమైతే? ఆ పట్టాలు ఎప్పుడు , ఎవరికి ఇచ్చారో వివరాలు వెల్లడించాలని కోరారు. పునాదులు స్లాబుల వరకు కొందరు నిర్మాణలు చేసుకొని,డబ్బులు లేక ఖమ్మం నగరంలో నివసిస్తున్న సందర్భంలో సర్వేలో వీళ్ళని ఎలా లెక్కిస్తారని ఉపేంద్రబాయి ప్రశ్నించారు. ఏ గ్రామపంచాయతీలో లేని విధంగా కేవలం పువ్వాడ ఉదయ్ నగర్ పంచాయతీలో మాత్రమే ఇలాంటి వివాదాలు, సర్వేల పై సర్వేలు జరగడం దేనికని ఉన్నదికారులు దృష్టి సారించాలి. గతంలో చేసిన సర్వే తాలూకు రికార్డులు ఏవి అనే దానిపై కూడా విచారణ చేస్తే బాగుంటుంది. ఇంకా ఇలాంటి చాలా ప్రశ్నలు ఉన్నాయని, అధికారులు ముందుగా వీటిపై కసరత్తు చేసి సర్వేకు రావాలని, గ్రామ సభలో ఈ వివరాలను వెల్లడించాలని సూచించారు.

# గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

- మహబూబాబాద్ గిరిజన సంఘం యువ నాయకులు గూగులోత్ దేవ్ సింగ్ కోరుచున్నారు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(తరంగాలు ):** మహబూబాబాద్ జిల్లా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్. పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు కాకతీయ యూనివర్సిటీ నాయకుడు రాజేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉద్యమకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు డాక్టర్. రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరుతూ ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ తమ మద్దతును ప్రకటిస్తున్నారని తెలిపారు. డాక్టర్.రామకృష్ణ ఎమ్మెల్సీగా ఎన్నికైతే పేదలు, బలహీన వర్గాలు, దళిత బహుజన వర్గాల సమస్యలను పెద్దల సభలో బలంగా వినిపిస్తూ సమాజానికి అంకితభావంతో సేవ చేస్తారని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన డాక్టర్. రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం సుమారు 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు అందించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగడం ఆయన పార్టీ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తనకు టికెట్ అవకాశం లభించకపోయినా, కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చినప్పుడు ఎంత కష్టపడతారో అదే స్థాయిలో పనిచేసి పార్టీ విజయానికి కీలకంగా కృషి చేశారని తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు నిరంతరం వైద్య, సామాజిక సేవలు అందిస్తూ డాక్టర్. రామకృష్ణ పేదోళ్ల డాక్టర్ గా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవకు అంకితమై హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు సామాజిక సేవా అవార్డులు లభించాయని తెలిపారు. వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న డాక్టర్. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగ సామాజిక వర్గంతో పాటు పేదలు, దళిత బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని మహబూబాబాద్ గిరిజన సంఘ యువ నాయకులు గూగులోత్ దేవ్ సింగ్ పేర్కొన్నారు కావున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు డాక్టర్. పెరుమాండ్ల రామకృష్ణ ప్రజాసేవ, వైద్య సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని మహబూబాబాద్ గిరిజన సంఘం యువ నాయకులు గుగులోతు దేవ్ సింగ్ భూక్యాబాసింగ్ జాటోత్ వీరన్న భూక్య బాలాజీ భూక్య హరి సింగ్ భూక్య బావ సింగ్ కోరుతున్నాము.

# చదువులో రాణించిన వారికి చేయూతనిచ్చేందుకు సిద్ధమైన సంఘం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11(తరంగాలు ):** మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం, కోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందించనున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,కోపా జిల్లా అధ్యక్షులు బుధవారం శ్రీనివాస్ కరపత్రాన్ని విడుదల చేశారు.జిల్లాలోని 18 మండలాలకు చెందిన పద్మశాలి విద్యార్థులు, 2026లో పదవ తరగతి నుండి పీజీ, మెడిసిన్,ఐఐటీ వరకు ప్రతిభ కనబరిచిన వారికి ఆర్థిక సహాయం, శాలువాతో సన్మానం చేయనున్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ వివరాలను 9441670810, 9441055082 నంబర్లకు పంపాలని ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జంజీరాల రవికుమార్,సామల నాగేశ్వరరావు, వేముల సాగర్, వేముల ఉమాకర్, రవీందర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ సత్య శారద

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు.. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచన



**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 11(తరంగాలు ):** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం కుటుంబ సమేతంగా వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు జిల్లా కలెక్టర్‌కు కుటుంబ సమేతంగా సాదర స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టి, అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ పరిపాలన విభాగం అధికారులకు సూచించారు.శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో విశిష్ట పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆసీస్‌కు ఆధిక్యం.. రాణించిన కంగారూ పేసర్లు

డర్బన్: ఆసీస్ సారథి పాట్ కమిన్స్ (3/54)తో పాటు స్టార్క్, హాజిల్‌వుడ్, లియన్ చెరో రెండు వికెట్లు తీసి సఫారీలను నిలువరించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో బెడింగ్‌హమ్ (49) టాప్ స్కోరర్ కాగా లోయరార్డర్‌లో హర్మర్ (35 నాటౌట్), కేశవ్ (34) ఆ జట్టును ఆదుకున్నారు.రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన ఆస్ట్రేలియా మూడో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 33 రన్స్ చేసింది. మొత్తంగా కంగారూలు 139 పరుగుల ఆధిక్యంతో ఉన్నారు.

# స్మృతికి మరో అరుదైన గౌరవం.. యూనిసెఫ్ సెలబ్రిటీ సలహాదారుగా నియామకం

ఢిల్లీ: ఆమెను భారత్‌లో యూనిసెఫ్ సెలబ్రిటీ సలహాదారుగా నియమి స్తున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. అంతర్జాతీయ బాలికల దినోత్సవం (అక్టోబర్ 11) సందర్భంగా యూనిసెఫ్ ఈ ప్రకటన విడుదల చేసింది. బాలికలకు సమాన అవ కాశాలు, ఆరోగ్యం, సంక్షేమం, వారి హక్కులు, భద్రతకు సంబం ధించిన విషయాలపై యూనిసెఫ్ తో కలిసిమంధాన పనిచేయనుంది.

# భారత్-ఏకు ఊరట విజయం

పుదుచ్చేరి: ఆదివారం జరిగిన మూడో వన్డేలో భారత జట్టు.. 49 పరుగుల తేడాతో ప్రత్యర్థిని ఓడించి సిరీస్‌లో కంగారూల ఆధిక్యాన్ని 2-1కు తగ్గించింది. మొదట బ్యాటింగ్ చేసిన యువ భారత్.. సూర్యాన్ష్ (66), ప్రియాన్ష్ (49) రాణించడంతో 275 రన్స్ చేసింది. ఛేదనలో ఆసీస్ 46.2 ఓవర్లలో 226కే ఆలౌట్ అయింది.

# ఉదయ్‌వీర్‌కు స్వర్ణం

కైరో: ఆదివారం ఉత్కంఠగా జరిగిన పురుషుల పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ఉదయ్‌వీర్.. 240.6 పాయింట్లు స్కోరు చేసి పసిడి పతకాన్ని దక్కించుకున్నాడు. ఫైనల్‌లో అతడు జర్మనీకి చెందిన ఒలింపిక్ విజేత క్రిస్టియన్ రీట్జ్ (240.1)ను 0.5 పాయింట్ల తేడాతో ఓడించి గోల్డ్ కొట్టడం విశేషం.ఇటలీ షూటర్ పౌలో మొనా (219.8) కాంస్యం నెగ్గాడు.

## రాహుల్ గాంధీ పోరాటానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మద్దతు

- 'ఛలో ఢిల్లీ -- నేనుసైతం' కార్యక్రమంలో భాగంగా ఢిల్లీకి పయనం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి, అరెస్టు చేయాలని కాంగ్రెస్ డిమాండ్



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 11,తరంగాలు :** ఓటు చోరీ ఆరోపణలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేపడుతున్న పోరాటానికి మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఛలో ఢిల్లీ -- నేనుసైతం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఢిల్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొంటున్నారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఓటు హక్కు పవిత్రతను పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో పాటు ఆయనను అరెస్టు చేయాలని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజలు వేసిన ఓటుకు తగిన గౌరవం దక్కేలా ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కొనసాగుతున్న ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఢిల్లీ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు గౌరవం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత అనే అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొంటున్నారు.

## ఓటు హక్కు పరిరక్షణ పోరాటానికి మద్దతుగా ఢిల్లీకి మహమ్మద్ అయూబ్

- ఏఐసీసీ పిలుపు మేరకు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు పయనం



**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 11, (తరంగాలు):** ఏఐసీసీ పిలుపు మేరకు ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆదివారం ఢిల్లీకి బయలుదేరారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిని నిరసిస్తూ, అక్టోబర్ 12న ఢిల్లీలో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు మద్దతుగా ఆయన ఈ పర్యటన చేపట్టారు.ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పిలుపు మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.దేశంలో ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమని పేర్కొంటూ, ఈ అంశాలపై తమ పోరాటాన్ని కొనసాగించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది.ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు మహమ్మద్ అయూబ్ బయలుదేరడం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## పంతినిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- ఎన్టీఆర్ కాలనీలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన.. భక్తిశ్రద్ధలతో పూజలు



ఐనవోలు, అక్టోబర్ 11,(తరంగాలు): ఐనవోలు మండలం పంతిని గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు మంచి జరగాలని, పంతిని గ్రామం సుభిక్షంగా ఉండాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో ఆరాధిస్తూ భక్తులు పూజలు నిర్వహిస్తారని తెలిపారు. నవరాత్రుల ముగింపులో జరుపుకునే విజయదశమి దుర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని స్మరించుకునే పర్వదినమని వివరించారు.నవరాత్రి పండుగ భక్తి, ఆత్మపరిశీలన, సేవాభావం, సానుకూల ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. అమ్మవారి తొమ్మిది రూపాలు ధైర్యం, క్రమశిక్షణ, కరుణ, పరాక్రమం, పవిత్రత, జ్ఞానం వంటి సద్గుణాలను సూచిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దుర్గామాత కృపాకటాక్షాలతో గ్రామంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఐకమత్యంతో సంతోషంగా జీవించాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# వైభవంగా శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





- బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 11, తరంగాలు** : వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శ్రీ భద్రకాళీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, ప్రత్యేక పూజల నడుమ ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. తొలి రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్థన చేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం అనంతరం అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోదకాలు, ఔషధ ద్రవ్యాలు, వృక్షపల్లవ కషాయాలు తదితర పూజా ద్రవ్యాలతో సుమారు రెండు గంటలపాటు అభిషేకం కొనసాగింది.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు కార్యనిర్వహణాధికారి రామల సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

### వైభవంగా ధ్వజారోహణం.. ప్రత్యేక వాహన సేవలు

ఉత్సవాల్లో భాగంగా భేరీపూజ నిర్వహించిన అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి విశేష పూజలు చేశారు. నవదుర్గా పూజా క్రమాన్ని అనుసరించి ఉదయం శైలపుత్రీ క్రమంలో, సాయంత్రం బోధాయనోక్త వైదికాగమ సూత్రాల ప్రకారం యోగనిద్రా దుర్గా క్రమంలో పూజారాధనలు నిర్వహించారు.ఉదయం వృషభ వాహనంపై, సాయంత్రం మృగవాహనంపై అమ్మవారిని ఊరేగించారు. వృషభ వాహన సేవలో అమ్మవారిని దర్శించుకోవడం వల్ల మనస్సు చంచలత్వాన్ని వీడి సాధనలో స్థిరపడుతుందని ప్రధానార్చకులు భద్రకాళి శేషులు వివరించారు. బాలాత్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక సాధనకు విశేష ఫలితాలను అందిస్తుందని తెలిపారు.నవరాత్రుల్లో మొదటి రోజైన ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సందర్భంగా శైలపుత్రీ దేవి ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉందని, యోగులు మూలాధార చక్రంపై మనస్సును కేంద్రీకరించి యోగసాధనను ప్రారంభిస్తారని వివరించారు. యోగనిద్రా దుర్గా ఆరాధన ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.



### యాగాలు, వేదపారాయణాలతో ఆధ్యాత్మిక సందడి

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదపారాయణం, మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శతచండీ యాగం, మహారుద్రయాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మీ యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతీ యాగం నిర్వహణకు దాతలచే సంకల్పాలు చేయించి యాగాలను ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

### ప్రముఖుల దర్శనం.. దాతలకు ఆశీర్వచనం

తొలిరోజు ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త బాసాని విశ్వప్రకాశ్--శోభ దంపతులు, డాక్టర్ బాసాని సాయివీక్షిత్ రాజ్--డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, విహాష్ రాజ్, హైదరాబాద్‌కు చెందిన దొంతుల కృష్ణారెడ్డి--సుధా దంపతులు, ప్రఫుల్రాజ్ సింగ్, నీలం సింగ్, తోట కిరణ్ కుమార్--కీర్తి దంపతులు పాల్గొన్నారు. పూజల అనంతరం వారికి మహదాశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పలువురు న్యాయమూర్తులు సైతం ఆలయాన్ని సందర్శించారు.

### అన్నదానానికి రూ.1.50 లక్షల విలువైన వంట పాత్రల విరాళం

అమ్మవారి ఆలయంలో ప్రతిరోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యం--రాజ్యలక్ష్మి దంపతులు రూ.1.50 లక్షల వ్యయంతో వంట పాత్రలను కొనుగోలు చేసి ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో భద్రకాళీ ఆలయం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు
- అనారోగ్య బాధితురాలికి రూ.3 లక్షల ఎల్‌ఓసీ చెక్కు అందజేత



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 11,తరంగాలు :పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలుచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన శ్రీపతి కొమురమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్పందించారు. ఆమె వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్‌ఓసీ) చెక్కును హన్మకొండలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేదలు మెరుగైన వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అవసరమైన వైద్య సహాయం అందిస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంప్రజా ప్రభుత్వం పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు అవసరమైన వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అయ్యాల రాంరెడ్డి, దేవన్నపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుగొండ శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, సీనియర్ నాయకులు చేరాలు, రవి, రమేష్, ఎర్ర ప్రకాష్, యువజన నాయకులు ఆరెల్లి సురేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
సోమవారం, 12 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి





- వైష్ణవి ప్రతిభా పురస్కారాలు అందించిన రాజనాల శ్రీహరి, దరిపెల్లి సంపత్

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 11,తరంగాలు** : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని రాజనాల శ్రీహరి, దరిపెల్లి సంపత్ అన్నారు.

వరంగల్ నగరంలోని శివనగర్‌లో శ్రీ వైష్ణవి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఘనంగా జరిగింది. సభకు వెలుగులేటి సేనాచార్యులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, రాష్ట్ర వైష్ణవ సంఘం ఉపాధ్యక్షుడు దరిపెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా నగదు బహుమతులు, శాలువాలు, షీల్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి, దరిపెల్లి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి వైష్ణవ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శ్రీరామానుజాచార్యుల విగ్రహాలను భక్తులకు అందజేసే కార్యక్రమం గురించి కూడా ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ దరఖాశయం, కటూరి ఇందుమతి, కందల కృష్ణమాచార్యులు, వెంకటరమణ, శ్రీ వైష్ణవి సంఘం సభ్యులు కాటూరి శ్రవణ్ కుమార్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అశోక్ మహల్కార్




**ఆసిఫాబాద్, అక్టోబర్ 11, (తరంగాలు)**: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అశోక్ మహల్కార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిళ్ల వినోద్ చారి, సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కావేటి సభితా మనోహర్ ప్రకటించారు. పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కావేటి మనోహర్, జాయింట్ సెక్రటరీలుగా మాచర్ల శ్రీనివాస్ (కాగజ్‌నగర్), సాయికుమార్ (ఆసిఫాబాద్), యశ్వంత్ రావు ఎన్నికయ్యారు. జిల్లా కోశాధికారిగా ఎండీ మోసిన్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ అర్షద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రాథోడ్ పుష్పలత, పార్టీ జిల్లా అధికార ప్రతినిధులుగా ఆత్రం వినోద్, శశికళ ఎంపికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా అబ్బా తాలిబ్, పెందూర్ ధర్ము, నైతమ్ తిరుపతి, జె. కరుణాకర్, పెందోర్ దౌలత్, జీవన్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా దుర్గం శ్యామ్ రావు, ట్రేడ్ అండ్ కామర్స్ విభాగం అధ్యక్షుడిగా మైనొద్దిన్, సోషల్ మీడియా ప్రతినిధిగా షేక్ అదిల్, ఈబీసీ విభాగం అధ్యక్షుడిగా జాడి నందకిశోర్, ప్రజా ఉద్యమకారుల విభాగం అధ్యక్షుడిగా చోటును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిళ్ల వినోద్ చారి తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన నాయకులు, కార్యవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.

## నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలి

- జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు)**: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన సతీమణి నాయిని నీలిమ రెడ్డితో కలిసి పద్మాక్షి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతకుముందు ఆలయ అర్చకులు నాగిళ్ల పద్మనాభ అవధాని, శంకర్ శర్మ తదితర వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, దేవాలయ కార్యకర్తలు నీలారపు రాజకుమార్, ఆకుతోట సంతోష్, సదానందం, కనుకుంట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేటలో వైభవంగా దుర్గామాత ప్రతిష్ఠాపన

- 25 ఏళ్లుగా ఘనంగా దుర్గామాత ఉత్సవాలు



**వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు)**: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. సింహవాహనంపై కొలువుదీరిన దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో హారతులు చేతబట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమాలు, అమ్మవారి ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 25 ఏళ్లుగా కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాలు పట్టణంలో భక్తి వాతావరణాన్ని నింపుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## నేడు అన్ని రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ప్రసారం

- మండల,జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి
- ప్రజావాణి సమయం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
- హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు)**: ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం సమయాన్ని మార్పు చేసినట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. రైతు వేదికల్లో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌కు మండల అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, స్పెషల్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి సమయ మార్పును ప్రజలు గమనించి, తమ ఫిర్యాదులు, వినతుల సమర్పణకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఐనవోలులో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ భ్రమరాంబిక అమ్మవారు





ఐనవోలు, అక్టోబర్ 11,(తరంగాలు ప్రతినిధి): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ భ్రమరాంబిక అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో తొలిరోజు అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయంలో సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, ఋత్విక్ వరుణ దీక్షాధారణ, అఖండ దీపారాధన, త్రిశూల పూజ, అంకురారోపణ, మండపారాధన, ప్రధాన కలశస్థాపన, అమ్మవారి నవకలశ స్థాపన, సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నవరాత్రి వ్రతారంభం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిత్యాహ్నికం, మహానైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్, ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, వేదపారాయణదారులు విక్రాంత్ జోషి, ప్రధాన అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్, నరేష్ శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్ సాయి వరుణ్, మణిశర్మ,దేవస్థాన సిబ్బంది కిరణ్ కుమార్, టి. రాజు, లడ్డు రాజు, రఘు రాజుతో పాటు భక్తులు రవితేజ, ప్రదీప్ తదితరులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఉప్పుల శ్రీనివాస్ సహా పలువురు అమ్మవారి మాలధారణ చేశారు.

## బక్కి సంజీవ్ భౌతిక దేహానికి పిన్నింటి అనిల్ రావు నివాళి

- కుటుంబ సభ్యులకు పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత

**పర్వతగిరి,అక్టోబర్ 11, తరంగాలు** :బక్కి సంజీవ్ భౌతిక దేహానికి పిఎసిఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు నివాళులర్పించారు. పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బక్కి సంజీవ్ ఆదివారం సాయంత్రం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పర్వతగిరి ప్యాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ మృతుడి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత రమేష్, టౌన్ అధ్యక్షుడు నరెడ్ల సంతోష్, మాజీ టౌన్ అధ్యక్షుడు కుసం రామచందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, ప్యాక్స్ డైరెక్టర్ నరెడ్ల సూరయ్య, మాజీ టౌన్ ఉపాధ్యక్షుడు చనమాల నరసయ్య, వార్డు సభ్యులు పుల్లూరి రజినీకాంత్, వర్ధినేని సతీష్ రావు, చింతపట్ల అజయ్ రావు, జంగ గంగాధర్ యాదవ్, చీదురు తిరుపతి, నూనె మణికుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
సోమవారం, 12 అక్టోబర్ , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# మెరిసిన షమీ.. హైదరాబాద్ పేసర్ అనికేత్ పాంచ్ పటాకా

**రంజీ తొలిరోజు భారత స్టార్ ప్లేయర్ల విఫలం**



కోల్‌కతా: రంజీ ఎలైట్ గ్రూప్ 'సీ'లో భాగంగా షమీ (4/30) నాలుగు వికెట్లతో చెలరేగిన వేళ తొలి ఇన్నింగ్స్‌లో ఢిల్లీ 240 రన్స్‌కే కుప్పకూలింది. ఆకాశ్ దీప్ (2/74) ఇచ్చిన ఆరంభాన్ని సద్వినియోగం చేసుకుంటూ షమీ.. ఢిల్లీ బ్యాటర్లు యశ్ ధుల్ (9), ఆయుశ్ (45), హృతిక్ (56), దివిజ్ (24)ను ఔట్ చేసి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. ఇక రంజీ తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉన్న భారత టెస్టు ఓపెనర్లలో కేఎల్ రాహుల్.. ఏపీతో మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 4 పరుగులే చేయగా చండీగఢ్‌తో ఆడుతూ యశస్వీ జైస్వాల్ డకౌట్ అ య్యాడు. కాగా సౌరాష్ట్రకు ఆడుతున్న రవీం ద్ర జడేజా (72 బ్యాటింగ్) రాణించాడు.

## అనికేత్ అదుర్స్

త్రిపురతో హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో జరుగుతున్న గ్రూప్-బి తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ పేసర్ అనికేత్ రెడ్డి (5/21) ఐదు వికెట్లతో అదరగొట్టాడు. అతడికి తోడు తనయ్ త్యాగరాజన్ (3/37) రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో త్రిపుర 134 రన్స్‌కే కుప్పకూలింది. అనికేత్ దెబ్బకు పర్యాటక జట్టు ఆఖరి ఏడు వికెట్లను నాలుగు పరుగుల తేడాతోనే కోల్పోవడం గమనార్హం. 39 ఓవర్లకు 130/3తో ఉన్న ఆ జట్టు.. 43.6 ఓవర్లకు మరో నాలుగు పరుగులే చేసి ఆలౌట్ అయింది. హైదరాబాద్ కెప్టెన్ సిరాజ్ పొదుపుగా బౌలింగ్ చేసినా వికెట్లేమీ తీయలేదు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఆతిథ్య జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 121 రన్స్ చేసింది.

# ఈసారి కొట్టనివ్వలేదు.. ఇండోర్‌లో భారత్‌దే విజయం

**అభిషేక్ మెరుపులు**

**విండీస్‌ను కట్టడిచేసిన బౌలర్లు**

**సిరీస్‌లో 2-1 ఆధిక్యం**



ఇండోర్: ఇండోర్‌లో ఆదివారం జరిగిన మూడో టీ20లో టీమిండియా నిర్దేశించిన 224 పరుగుల ఛేదనలో వెస్టిండీస్.. 209/7 వద్దే ఆగిపోయింది. తద్వారా 14 పరుగుల తేడాతో విజయాన్ని సొంతం చేసుకున్న శ్రేయ స్ సేన.. సిరీస్‌లో 2-1 ఆధిక్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. అభిషేక్ శర్మ (30 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 69) వీరవిహారానికి తోడు ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు తోడవడంతో నిర్ణీత ఓవర్లకు 223 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఛేదనలో విండీస్.. 20ఓవర్లలో 209/7కే పరిమితమైంది. హిట్‌మయర్ (26 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), కమిల్ పూరన్ (27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42), రూథర్‌ఫర్డ్ (32) పోరాడారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అర్ష్‌దీప్ సింగ్ (3/44) విండీస్‌ను కట్టడి చేశాడు. నమన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

### అభి ధమాకా

ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఆరంభంలో అదరగొట్టింది. గత రెండు మ్యాచ్‌లలో విఫలమైన అభిషేక్ ఇండోర్‌లో మాత్రం దుమ్మురేపాడు. సంజూ (3) రెండో ఓవర్లోనే ఔటైనా ఛేజ్ వేసిన ఇన్నింగ్స్ మూడో ఓవర్లో 4, 6, 6తో బాదుడుకు గేట్లెత్తిన ఈ పంజాబ్ కుర్రాడు.. క్రీజులో ఉన్నంతసేపు భారీ షాట్లతో అలరించాడు. ఇషాన్ సైతం పాల్ వేసిన నాలుగో ఓవర్లో మూడు ఫోర్లు సాధించాడు. ఐదో ఓవర్లో బంతినందుకున్న స్ప్రింగర్‌కు రెండు బౌండరీలు, ఒక సిక్స్‌తో స్వాగతం పలికిన అభి.. జోసెఫ్ ఓవర్లో సిక్స్, ఫోర్‌తో పాటు ఐదో బంతికి మిడ్‌వికెట్ మీదుగా డబుల్ తీసి కెరీర్‌లో 14వ అర్ధశతకాన్ని సాధించాడు.అభి, ఇషాన్ దూకుడుతో పవర్ ప్లేను 87/1తో ముగించిన మెన్ ఇన్ బ్లూ.. 9వ ఓవర్ నుంచి తడబడింది. ఛేజ్ ఒకే ఓవర్లో ఇషాన్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ (1)నూ ఔట్ చేసి హోం టీమ్‌కు షాకిచ్చాడు. అభి, ఇషాన్ రెండో వికెట్‌కు 40 బంతుల్లోనే 108 రన్స్ జతచేయడం విశేషం. రెండో స్పెల్‌కు వచ్చిన స్ప్రింగర్ విసిరిన పదో ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అభి.. షాట్ అంచనా తప్పి అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. నమన్ (10) కూడా విఫలమ య్యాడు. అయితే తెలుగు క్రికెటర్లు తిలక్ వర్మ (28), నితీశ్‌కుమార్ రెడ్డి (21) ఆరో వికెట్‌కు 34 రన్స్ జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే యత్నం చేశారు. కానీ నితీశ్‌ను పాల్ ఔట్ చేయగా నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో బంతిని గమనించక తిలక్ రనౌట్ అయ్యాడు. ఆఖర్లో ప్రిన్స్ యాదవ్ 13 నాటౌట్) మూడు ఫోర్లతో స్కోరుబోర్డును 220 దాటించాడు.

### కరీబియన్ల కట్టడి

రాంచీలో 250ం టార్గెట్‌ను ఛేదించిన విండీస్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పైనా అదే జోరును కొనసాగిస్తుందా? అన్న అనుమానాల నడుమ ఛేదనకు వచ్చిన కరీబియన్లకు రెండో ఓవర్లోనే భారీ షాక్ తగిలింది. భారత పర్యటనలో సూపర్ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షై హోప్ (5)ను బౌల్డ్ చేసిన అర్ష్‌దీప్ టీమిండియాకు తొలి బ్రేక్ ఇచ్చాడు. మయాంక్ వేసిన మూడో ఓవర్లో ఇచ్చిన క్యాచ్‌ను థర్డ్‌మ్యాన్ వద్ద అభిషేక్ క్యాచ్ జారవిడవటంతో బతికిపోయిన హిట్‌మయర్ భారీ షాట్లు ఆడాడు.

# ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి: ఎర్రబెల్లి ప్రదీప్ రావు





**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ సన్నాహక సమావేశం**

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు):** ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశీబుగ్గలో రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేవైఎం జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ నాగవెల్లి సునీల్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు, యువత భాగస్వామ్యం, ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రత్నం సతీష్ షా, త్రిలోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోమాకుల నాగరాజుతో పాటు పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివనగర్‌లో ఘనంగా గ్యారవీ షరీఫ్ వేడుకలు

- గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీక వరంగల్..
- అన్ని మతాలను గౌరవించుకోవడం మన సంప్రదాయం



**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 11, (తరంగాలు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్ శివనగర్ రైల్వే స్టేషన్ ఆటో పాయింట్ వద్ద గ్యారవీ షరీఫ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మత సామరస్యం, సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ తోవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, వ్యాపారవేత్త సయ్యద్ మఖ్దూమ్, సామాజిక కార్యకర్త మిర్గో అశోక్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ మసూద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వరంగల్ నగరం గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం తదితర మతాలకు చెందిన ప్రజలు పరస్పరం కలిసిమెలిసి పండుగలను జరుపుకోవడం, ఒకరి మత విశ్వాసాలను మరొకరు గౌరవించుకోవడం వరంగల్ ప్రత్యేకత అని అన్నారు. మతాలకు అతీతంగా ఐక్యతతో జీవించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్యారవీ షరీఫ్ వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు భోజనం అందించడం అభినందనీయమని అతిథులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావం, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. గ్యారవీ షరీఫ్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షౌకత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంప్రదాయం ప్రకారం ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఖుతుబుల్ ఇస్లాం మసీదు ఇమామ్ మౌలానా అస్లం రజా ఫాతెహా పఠనంతో పాటు ఇతర మతపరమైన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ గమ్షా వలి, అఫ్జల్, సద్దాం హుస్సేన్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కుమార్, యాకూబ్, మహమూద్, ఉమర్, రవీందర్, నాగేష్‌తో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





- **గ్రామ సుభిక్షం, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు**

వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 11,(తరంగాలు): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహ దాతలు ఏరుకొండ వేణుగోపాల్ రావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని దుర్గాదేవికి పూజలు సమర్పించారు. వేదమంత్రాలు, భక్తి కార్యక్రమాల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందిస్తూ ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.